RNI No. TELTEL/2023/85185

# తెలంగాణ గవాక్షం

సమస్త సమాచార వీక్షణం | సాయంకాలం దినపత్రిక

Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

సంపుటి: 2 ║ సంచిక : 250 ║ సోమవారం ║ 03-02- 2025 ║ పేజీలు : 8 ║ వెల : రూ.3




# బీసీలు 46.25

- కులగణన చరిత్రాత్మకం
- 50 రోజుల్లో పూర్తి కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత
- నెరవేరుతున్న రాహుల్ గాంధీ వాగ్దానం
- ఫిబ్రవరి 4 న క్యాబినెట్ ముందుకు
- అదే రోజు అసెంబ్లీలో చర్చకు ప్రవేశం
- స్వాతంత్ర్యం తరువాత అతి పెద్దదైన సర్వే
- 3,54,77,554 మంది వివరాలు సేకరణ

**గవాక్షం, హైదరాబాద్ :**

సామాజిక-ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయలతో పాటు 50 రోజుల వ్యవధిలో సమగ్రమైన కుల గణన నిర్వహించిన తెలంగాణా రాష్ట్రం అద్భుతమైన రికార్డును నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రజల కిచ్చిన హామీని తూ. చ తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు రావడం చరిత్రాత్మక సందర్భంగా ఆయన అభివర్ణించారు. ప్లానింగ్ శాఖా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సర్వే వివరాలను పుస్తకం రూపంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ప్లానింగ్ సందీప్ సుల్తానీయ,రాష్ట్ర నోడల్ అధికారి అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో అధికారుల బృందం ఆదివారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్ కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు రాష్ట్ర మంత్రులు సీతక్క, దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్‌కు అంద జేసింది. ఈ సంద ర్భంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇది తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక

మిగతా 2వ పేజీలో...





# రెడ్డిలతో విడాకులే!

- ప్రొఫెసర్ జయశంకర్ జాతిపితగా ప్రకటన
- 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం
- బీసీల కుర్చీలు ఖాళీ చేయాలని డిమాండ్
- తెలంగాణకు రేవంతే చివరి ఓసీ సీఎం
- తెగేసి చెప్పిన బీసీ రాజకీయ రణభేరి వేదిక
- అగ్రవర్ణ నేతలకు తీన్మార్ మల్లన్న హెచ్చరిక
- రెడ్లు, వెలమలు కౌలుదారులని వ్యాఖ్యలు
- బీసీల ఓట్లు వద్దనే దమ్ముందా అని సవాల్
- ఈడబ్ల్యూఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్
- ఏ ఎన్నికలైనా బీసీలకే ప్రాధాన్యమివ్వాలని పిలుపు
- స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లకు అల్టిమేటం
- సభకు హాజరైన బీసీ నేతలు ఆర్.కృష్ణయ్య, తదితరులు



**గవాక్షం, వరంగల్ :**

తెలంగాణకు బీసీలే ఓనర్లు అని ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. హన్మకొండలో ఆదివారం జరిగిన బీసీల రాజకీయ రణభేరి వేదికగా తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజకీయాలు, బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై గళం విప్పారు. పాలకుల విధానాలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా రెడ్లు, వెలమ వర్గాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రెడ్లు, వెలమలు తెలంగాణకు చెందిన వారే కాదని పేర్కొన్నారు. నిజాం కాలంలో గడీల నిర్వహణ కోసం వీరిని ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకున్నారని అన్నారు. అలా ఆస్తులు, భూములపై పెత్తనం చలాయిస్తూ తెలంగాణ ప్రజల నెత్తినెక్కి కూర్చున్నారని ధ్వజమెత్తారు. వీరంతా తెలంగాణకు కౌలుదారులేనని, ఇక వాళ్ల కౌలుకాలం ముగిసిందని తెగేసి చెప్పారు. రెడ్లు, వెలమలతో

మిగతా 2వ పేజీలో...

# ఘోర రోడ్డు ప్రమాదం..

- లోయలో పడ్డ బస్సు..
- ఏడుగురు మృతి..
- 15మందికి గాయాలు

**గవాక్షం, స్టేట్‌బ్యూరో :**

నాసిక్-సూరత్ హైవేలోని సపుతర ఘాట్ వద్ద ఈ ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 50 మంది భక్తులతో వెళ్తున్న లగ్జరీ ప్రైవేట్ బస్సు అదుపు తప్పి 200 అడుగుల లోతైన గుంతలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. కాగా, 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం చాలా తీవ్రంగా ఉండటం వల్ల బస్సు కిందపడిన వెంటనే ముక్కలుగా విరిగిపోయింది. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రిలో చేర్చారు. సమాచారం ప్రకారం, భక్తులతో నిండిన ఈ బస్సు కుంభమేళా నుండి వస్తోంది. గుజరాత్‌లోని మతపరమైన ప్రదేశాలను సందర్శించడానికి వెళుతోంది. ఇంతలో ఈ ప్రమాదం సపుతరలోని మాలేగావ్ ఘాట్ సమీపంలో జరిగింది. ఉదయం 5:30 గంటల ప్రాంతంలో, నాసిక్-సూరత్ హైవేలోని సపుతర ఘాట్



సమీపంలో ఒక ప్రైవేట్ బస్సు అదుపు తప్పి 200 అడుగుల లోతైన లోయలో పడిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే అరుపులు, కేకలు వినిపించాయి. బస్సు ప్రమాదాన్ని చూసిన చుట్టుపక్కల ప్రజలు వెంటనే గాయపడిన వారికి సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. పోలీసులకు కూడా సమాచారం అందించారు. ప్రమాదంలో మృతి చెందిన ప్రయా-ణికులందరూ మధ్యప్రదేశ్‌కు చెందినవారు. కుంభమేళా తర్వాత ఆయన నాసిక్‌లోని త్రయంబకేశ్వర్ ఆలయానికి వెళ్ళారు. దీని తరువాత వారంతా దేవ దర్శనం కోసం గుజరాత్ వెళ్తున్నారు.

# పీజీ వైద్య విద్యార్థిని ఆత్మహత్య

- కరీంనగర్ ప్రతిమ మెడికల్ కాలేజీలో ఘటన
- తోటి విద్యార్థి వేధింపులే కారణమని పోలీసులకు ఫిర్యాదు

**గవాక్షం, కరీంనగర్ :**

కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కళాశాలలో పీజీ వైద్య విద్యార్థిని ఆర్తీ సాహు ఆత్మహత్య కలకలం సృష్టిస్తుంది. మరో వైద్య విద్యార్థి వేదింపుల వల్లే తమ కూతురు ఆత్మహత్య చేసుకుందని ఆర్తీ సాహు పెరెంట్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ నాంపల్లి అబిడ్స్ ప్రాంతానికి చెందిన రాజేంద్ర సాహు కూతురు ఆర్తీ సాహు ప్రతిమ మెడికల్

మిగతా 4వ పేజీలో...




# ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం




**గవాక్షం, కరీంనగర్ ప్రతినిధి:**

త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని , ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జాయింట్ సీఈఓ లోకేష్ కుమార్, డిప్యూటీ సీఈవో సత్యవాణితో కలిసి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్ట్ అందించాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులుగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటినీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల** నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలన్నారు.

**ఎన్నికల ప్రవర్తన నియమావళి** అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసం-మైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేం దుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు

మిగతా 2వ పేజీలో...

RNI No. TELTEL/2023/85185
తెలంగాణ గవాక్షం
సమస్త సమాచార వీక్షణం
సాయంకాలం దినపత్రిక
Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

## శివశక్తినగర్‌లో వైద్యశిబిరం

**గవాక్షం, మహబూబ్‌నగర్ :**

మహబూబ్‌నగర్ పట్టణం లోని 23వ వార్డు శివశక్తి నగర్ లో నితిన్ హాస్పిటల్ మరియు ఎంకె హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివశక్తి నగర్ లోని ప్రజలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంచి ఆరోగ్యానికి వైద్యుల సలహాలను సూచనలను పాటించాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నితిన్ హాస్పిటల్, ఎంకె హాస్పిటల్ సిబ్బందిని , శివశక్తి నగర్ యువజన సంఘం సభ్యులను మరియు నిర్వాహకులు ఎల్లంగారి భరత్ ను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డా.మహేశ్ కుమార్, డాక్టర్ నితిన్, డాక్టర్ వెంకట్ రవితేజ, డాక్టర్ అక్షిత, డాక్టర్ మహేష్, డాక్టర్ కె.పవన్ కుమార్, డాక్టర్



జువేరియా అంజుం, డాక్టర్ సునీత, డాక్టర్ హాసిని, నాయకులు టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎల్లంగారి భరత్ కుమార్, ఏర్పుల నాగరాజు, ఫయజ్, శంకర్, ముఖ్రం,పి.మనోహర్, మోయిజ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈబడ్జెట్ చరిత్రలో నిలిచిపోతుంది

- పేద,మధ్య తరగతి ప్రజల బడ్జెట్
- బీజేపీ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు దుర్గం మారుతి

**గవాక్షం, కరీంనగర్ ప్రతినిధి:**

భారత దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో 2025–2926 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు ఊరట కలిగించే విధంగా ఉందని ఇది పేద, మధ్యతరగతి ప్రజల బడ్జెట్ అని చెప్పవచ్చని బీజేపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు దుర్గం మారుతి అన్నారు.ఒక కుటుంబానికి యజమాని సంవత్సరానికి 12 లక్షల రూపాయలు సంపాదిస్తే టాక్స్ ఎక్సెంప్షన్ ఇవ్వడం అనేది హర్షించదగిన విషయమని ప్రజా సంక్షేమాన్ని బలపరిచే విధంగా అలాగే వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాధాన్యతిస్తూ ప్రోత్సహించే విధంగా ఉందన్నారు.విద్య మరియు ఆరోగ్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత సముచిత స్థానాన్ని కల్పించిన బడ్జెట్ గా మనం భావించాలని విద్యార్థులకు విద్య ప్రాధాన్యత పట్ల భారత బడ్జెట్ ఉండడం అర్హించదగిన అంశమన్నారు. అందుకని భారత ప్రజల బడ్జెట్గా 2025ు 2026 బడ్జెట్ చరిత్రలో నిలిచిపోతుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని ఈ బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పేద,మధ్య తరగతి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాక్టర్ డ్రైవర్‌పై కేసు నమోదు

**గవాక్షం, ఎల్లారెడ్డిపేట ప్రతినిధి :**

ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో ట్రాక్టర్లు అజాగ్రత్తగా నడిపి ఇద్దరు వ్యక్తులు గాయపరిచిన సంఘటనలో ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. జనవరి 24 తారీఖున ముస్తాబాద్ మండలం అవునూరు గ్రామానికి చెందిన ఎలుసాని సురేష్, నరసయ్య లు ద్విచక్ర వాహనంపై సిరిసిల్ల కు వెళ్లి తిరిగి వెంకటాపూర్ శివాజీ స్టాచ్ కి రాగానే ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన బత్తుల సింహాద్రి అనే డ్రైవర్ ట్రాక్టర్లు ఇసుకలోడుతో వస్తూ వీరి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన సురేష్,నరసయ్య లను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. గాయాల పాలైన అన్న రాజు ఫిర్యాదు మేరకు ఆదివారం రోజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అనారోగ్యంతో మహిళ మృతి

**గవాక్షం, ఎల్లారెడ్డిపేట ప్రతినిధి :**

ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన బుర్కా కిష్టయ్య అతని భార్య భాగ్యమ్మ గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. గ్రామంలో విషాదం నెలకొంది. ఈమెకు ఓ కూతురు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి పలువురు లీడర్లు నాయకులు సానుభూతిని తెలిపారు.

# వసంత పంచమి వేడుకలకు శ్రీమహాశక్తి దేవాలయం ముస్తాబు

- చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కిన శ్రీ మహాసరస్వతి అమ్మవారు
- చిన్నారుల అక్షరాభ్యాసానికి, పుస్తక పూజలకు శ్రీమహాశక్తి దేవాలయంలో ఏర్పాట్లు పూర్తి

**గవాక్షం, కరీంనగర్ ప్రతినిధి:**

కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల దివ్య క్షేత్రం వసంత పంచమి వేడుకలకు ముస్తాబైంది. చదువుల తల్లిగా, జ్ఞాన దేవతగా ప్రసిద్ధికెక్కి , చిన్నారుల అక్షరాభ్యాసానికి కొంగుబంగారంగా మారిన ఇక్కడి శ్రీ మహాసరస్వతి అమ్మవారి కోవెలలో వసంత పంచమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాటు చేశారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఫిబ్రవరి 3వ తేదీ సోమవారం రోజున వసంత పంచమి సందర్భంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు.

**కార్యక్రమముల వివరములు:**

- ఉదయం 4 గంటలకు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల మూల మూర్తులకు అభిషేకం,
- ఉదయం 7 గంటలకు శ్రీ మహాసరస్వతి దేవి పూజ, అభిషేకం, కుంకుమార్చన,
- ఉదయం 8 గంటల నుండి విద్యార్థులచే సామూహిక పుస్తక పూజలు, అక్షర స్వీకారములను చేపట్టనున్నారు.

**శ్రీమహాదుర్గ, శ్రీమహాలక్ష్మి,** శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కలిసి ఒకే క్షేత్రంలో ఉండడంవల్ల గత ఏడాది కంటే ఈసారి మరింత సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విధాలుగా నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు. దేవాలయ ప్రాంగణం పూలతో అలంకరించారు. అమ్మవార్లను కూడా ప్రత్యేకంగా అలంకరించనున్నారు. భక్తులకు సరిపడా అమ్మవారి ప్రసాదాన్ని ప్రత్యేకంగా తయారు



చేయించానున్నారు. చదువుల తల్లి సరస్వతి దేవి వసంత పంచమి రోజునే జన్మించిందని, అక్షరానికి అది దేవతైన సంస్వతి అమ్మవారిని ప్రత్యేకంగా పూజించాలని, జీవితంలో అపారమైన విజయం, సంపద, శ్రేయస్సు కోసం జ్ఞానం అవసరమని, ఇందుకోసం వసంత పంచమి నాడు సరస్వతి అమ్మవారిని ఆరాధించడం వల్ల ఆమె అనుగ్రహాన్ని పొందవచ్చని శ్రీమహాశక్తి దేవాలయ అర్చకులు తెలిపారు. వసంత పంచమి వేడుకల సందర్భంగా దేవాలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలకు సమస్త హిందూ బంధువులందరూ పాల్గొని అమ్మవార్లకు కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# రెడ్డిలతో విడాకులే!

మొదటిపేజీ తరువాయి..

రాజకీయంగా నేటితో విడాకులు తీసుకుంటున్నామని ప్రకటించారు. రణభేరి సభ విడాకుల వేదిక అని పేర్కొన్నారు. బీసీల్లో నాయకులు లేరన్న వారికి ఈ సభే నిదర్శనమన్నారు.

**నిధుల్లో అన్యాయం..**

బీసీల సంక్షేమానికి పాలకుల తీరని అన్యాయం చేస్తున్నారని తీన్మార్ మల్లన్న మండిపడ్డారు. బీసీ వర్గాల నుంచి రాష్ట్ర ఖజానాకు ఏడాదికి రూ.1.20లక్షల కోట్ల ఆదాయం సమకూరుతున్నదని అభిప్రాయపడ్డారు. అందులో బీసీల సంక్షేమానికి కేవలం రూ.9వేల కోట్లే కేటాయించడం పాలకుల ద్వంద్వనీతికి నిదర్శనమన్నారు. ఏటా లక్షల కోట్లు ఆదాయం తీసుకుంటూ బీసీలపై 7లక్షల కోట్లు అప్పులు మిగిల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల సొమ్ముతో రెడ్లు, వెలమలు భోగాలు అనుభవిస్తున్నారని విమర్శించారు. ఇకమీదట అలా జరగకూడదని, బీసీలంతా ఏకమయ్యారని, బీసీల నిధులు బీసీలకే చెందాలని పేర్కొన్నారు. 70 ఏళ్లు నమ్మితే మా పంటలు, భూములు దొంగతనం చేసింది ఇక చాలని ధ్వజమెత్తారు. 70 ఏళ్ల సోపతికి చరమగీతం పాడుతున్నామని అన్నారు. ఇక రెడ్లు, వెలమలతో విడాకులేనని తేల్చిచెప్పారు.



**పిడికెడు మంది లేరు.. 60మంది ఎమ్మెల్యేలా..?**

రాష్ట్ర జనాభాలో పిడికెడు మంది లేని వారికి 60మంది ఎమ్మెల్యేలు ఎందుకని తీన్మార్ మల్లన్న ప్రశ్నించారు. తెలంగాణ మీ జాగీరా అంటూ నిలదీశారు. 532 మంది జెడ్పీటీసీలలో ఒకే ఒక్క ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించడం ఏం రాజనీతిజ్ఞత అంటూ మండిపడ్డారు. 12 శాతం ఉన్న ముస్లిం మైనారిటీలకు ఇస్తున్న గౌరవం ఏదని ప్రశ్నించారు. ఇకమీదట మీ ఆటలు సాగవని హెచ్చరించారు. నిన్నటిదాకా ఒక లెక్క.. ఇయ్యాల్టి నుంచి మరో లెక్క అని పేర్కొన్నారు. 56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తే తప్పేంటని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేయాల్సిందేనని అల్టిమేటం జారీ చేశారు.

# బీసీలు 46.25

మొదటిపేజీ తరువాయి..

న్యాయానికి వేస్తున్న పెద్ద పీట అని ఈ సర్వేను ఫిబ్రవరి 4 న రాష్ట్ర మంత్రివర్గం ముందుంచి ఆమోదం తీసుకుని అదే రోజు అసెంబ్లీలో చర్చకు పెట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఇది 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ప్రధాన వాగ్దానాన్ని నెరవేర్చే దిశగా కీలకమైన అడుగని, ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, సమకాలీన సామాజిక–ఆర్థిక డేటా ఆధారంగా సంక్షేమ విధానాల కోసం పునాది వేసినట్లయిందన్నారు. ఈ సమగ్ర సర్వే, స్వాతంత్ర్యం తర్వాత అతిపెద్దది, 94,863 గణకులు, 9,628 సూపర్వైజర్లు, 94,261 గణన బ్లాక్స్‌తో 96.9% తెలంగాణ కుటుంబాలను కేవలం 50 రోజుల్లో కవర్ చేసిందన్నారు. 76,000 డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల్లో సమాచారాన్ని డిజిటలైజ్ చేశారన్నారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సాఫల్యంగా అమలు కోసం డిజిటల్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసిందని ఆయన చెప్పారు. నవంబర్ 9, 2024న, తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ తొలి స్పందనకర్తగా పాల్గొని అధికారికంగా సర్వే ప్రారంభించిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. 3,54,77,554 వ్యక్తులను కవర్ చేసిన ఈ సర్వే ముఖ్యమైన జనాభా డేటాతో వెల్లడయిందని బీసీలు 1,64,09,179 (46.25%), ఎస్సీలు 61,84,319 (17.43%), ఎస్టీలు 37,05,929 (10.45%), మొత్తం ముస్లిం జనాభా 44,57,012 (12.56%), ఇందులో 35,76,588 (10.08%) బీసీ ముస్లింలు, 8,80,424 (2.48%) ఓసీ ముస్లింలతో పాటు ఇతర ఓసీలు 44,21,115 (13.31%), మొత్తం ఓసీ జనాభా 15.79% ఈ సర్వేలో వివరాలు వచ్చాయన్నారు. ఈ డేటాను తెలంగాణ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా పునర్నిర్మాణం చేయడానికి ఉపయోగిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సర్వేకు ఎదురైన సవాళ్లలో తప్పుడు ప్రచారాలు, హైకోర్టులో పిల్‌లు దాఖలు కావడం వంటి అంశాలుఎదురు అయ్యాయని ఆయన తెలిపారు. కానీ, న్యాయస్థానం ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పునివ్వడంతో సర్వే సమగ్రంగా కొనసాగిందన్నారు. 1.03 లక్షల ఇళ్లు తలుపులు వేసి ఉండటం, 1.68 లక్షల కుటుంబాలు మొదట్లో పాల్గొనడానికి సంకోచించడం, 84,137 ఇళ్లు నివాసేతరంగా ఉండటం వంటి సమస్యలు ఎదురయ్యాయన్నారు. అయినా ప్రభుత్వం ప్రజల్లో అవగాహనపెంపొందించేలా చేసి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. బిహార్ కుల గణనకు ఆరు నెలల వ్యవధి పట్టడంతో పాటు రూ. 500 కోట్లు ఖర్చు కాగా, తెలంగాణ కేవలం 50 రోజుల్లో తక్కువ ఖర్చుతో పూర్తి చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇది సమర్థవంతమైన ప్రణాళిక, వికేంద్రీకృత అమలు, మరియు కఠినమైన మానిటరింగ్ కారణమని తెలిపారు. ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి రోజువారీ పురోగతిని పర్యవేక్షించారని ఆయన చెప్పారు. "తెలంగాణ డేటా ఆధారిత పరిపాలనలో ముందంజలో ఉందని ఈ సర్వే నిరూపించిందన్నారు. ఇది కేవలం డేటా సేకరణ ప్రక్రియ మాత్రమే కాకుండా, సామాజిక న్యాయ విప్లవం," అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సర్వేను విజయవంతంగా అమలు చేసిన రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. "తెలంగాణ పెద్ద స్థాయి డేటా సేకరణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పింది. ఈ సర్వే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది," అని మంత్రి అన్నారు. బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, ఈ సర్వే తెలంగాణ చరిత్రలో ఓ స్వర్ణాధ్యాయం అని, ప్రజలు ప్రభుత్వంపై నమ్మకాన్ని ప్రదర్శిస్తూ సర్వేలో పాలు పంచుకున్నారన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మంత్రి దామోదర్ రాజా నరసింహా మాట్లాడుతూ ఈ సర్వే సామాజిక న్యాయాన్ని నిర్ధారించడంలో నిబద్ధతతో కూడిన ప్రయత్నమని వ్యాఖ్యానించారు. గిరిజన సంక్షేమ మంత్రి ది. సీతక్క మాట్లాడుతూ ఇలాంటి సర్వేలు దేశవ్యాప్తంగా నిర్వహించాలని సిఫారసు చేశారు.



## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**హలో మాదిగ ఛలో హైదరాబాద్.**

**గవాక్షం,ఖానాపూర్ టౌన్:**

మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో జరుగు లక్షల డప్పులు వేల గొంతుల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయ వంతం చేయడం కొరకై అంబేద్కర్ విగ్రహం దగ్గర సమావేశం నిర్వహించి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యంయస్ఎఫ్ జాతీయకార్యదర్శి బిక్కి మురళికృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఆవశ్యకతను వివరించి రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని చేస్తే విజయోత్సవ డప్పు చేయకపోతే చావు డప్పు మోగిస్థామని పద్మశ్రీ మంద కృష్ణ మాదిగా నాయకత్వంలో ఫిబ్రవరి 07 న హైదరబాద్ నగరం లోని ఎల్బీ స్టేడియం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జరుగు మాదిగల భారీ సాంస్కృతిక మహాప్రదర్షణకు ప్రతి మాదిగ డప్పును భుజాన వేసుకొని సిద్ధపడి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చెట్టిపల్లి శంకర్, మంద హరీష్, జన్నారపు ప్రవీణ్, మనల రాకేష్ ,నూతన్, బిక్కి వికాస్, చెట్టిపల్లి వెంకటేష్,చిట్యాల రాజేశ్వర్,షేర్ల సాయి కుమార్ జన్నారపు తేజ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి..

ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించవచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు ప్రచారానికి సంబంధించిన వివిధ అనుమతులు ఎంసిఎంసి కమిటీ ద్వారా తీసుకోవాలని సూచించారు.

**కరీంనగర్ జిల్లాలో పక్కాగా ఏర్పాట్లు : కలెక్టర్**

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో ఎన్నికలకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. కరీంనగర్ జిల్లాలో 103 పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని, జంబో బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు వాటిని చెక్ చేసి ఉంచామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ దరఖాస్తులను త్వరగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునేలా ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కోడ్, ఏర్పాట్లు తదితర అంశాలపై రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కాగా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు అధికారులు పాల్గొన్నారు.

## హమాలీ ఆత్మహత్య

**అప్పుల బాధ తట్టుకోలేక ఉరివేసుకొని మృతి**

**గవాక్షం, ఎల్లారెడ్డిపేట ప్రతినిధి :**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వ్యక్తి అప్పుల బాధ తట్టుకోలేక తీవ్ర మనస్థాపానికి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని అతని భార్య అంజవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోనేటి మల్లేశం (46) అనే వ్యక్తి హమాలి పని చేసుకుంటూ జీవించేవాడు. గతంలో గల్ఫ్ వెళ్లి అప్పులపాలయ్యాడు. చేసిన అప్పుడు ఎలా తీర్చాలో అంటూ కుటుంబ సభ్యులతో పలుమార్లు చర్చించేవాడని ఇదే ఖమ్మంలో భార్య అంజమ్మ తో 26వ తారీఖు నాడు గొడవపడ్డాడు. మనస్థాపానికి గురైన భార్య తల్లిగారింటికి వెళ్లిపోయింది. దీంతో తీవ్ర ఆందోళన చెందిన మల్లేశం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల వారి సమాచారం చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి భార్య అంజవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతునికి భార్య ఓ కూతురు ఓ కుమారుడు ఉన్నారని తెలిపారు.

RNI No. TELTEL/2023/85185

తెలంగాణ గవాక్షం

సమస్త సమాచార వీక్షణం | సాయంకాలం దినపత్రిక

Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com

## వసంతపంచమి పూజలు



**గవాక్షం, మహబూబ్‌నగర్ :**
వసంత పంచమి సందర్భంగా పదర మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వాసవి క్లబ్ నల్లమల్ల కింగ్స్ ఆధ్వర్యంలో ఏకల్ అభియన్ విద్యార్థుల చే పూజా కార్యక్రమం ఏర్పడడం చేయడం జరిగినది విద్యార్థులకు పలుకలు బల్పాలు, పెన్నులు స్వీట్స్ పంచడం జర ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కామిశెట్టి శ్రీనివాస్ విశ్వహిందూ పరిషత్ జిల్లా కోశాధికారి సిద్ధంశెట్టి శ్యాంసుందర్ వాసవి క్లబ్ నల్లమల్ల కింగ్స్ అధ్యక్షుడు వీర బొమ్మ కృష్ణ కిషోర్ ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి సురెందర్ కోశాధికారి మిడిదొడ్డి రాజు డేగ అనిల్ కుమార్ అంచల్ ప్రముఖ రాధిక సంచి ప్రముఖ శారద ఏకల్ అభియన్ మాతాజీ అంజలి ఏకల గ్రామోత్తు కోఆర్డినేట్ హరీష్ గౌడ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డి

**గవాక్షం మెట్‌పల్లి డివిజన్ :**
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతశిఖరాలను అధిరోహించాలని మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి అన్నారు. మెట్ పల్లి పట్టణంలోని విజయసాయి సెంట్రల్ హైస్కూల్ లో శనివారం రాత్రి నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో అయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఐ మాట్లాడారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి, కనిపెంచిన తల్లిదండ్రులకు, తమకు పాఠాలు బోధించిన గురువులకు, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని వాటి వల్ల ఎంతో మంది తమ భవిషత్తును నాశనం చేసుకుంటున్నారని గుర్తు చేశారు. విద్యార్థి దశలో సెల్ ఫోన్ వల్ల ఎంతో మంది చెడుదారుల వైపు మళుృతున్నారని, దీనికి సంబంధించిన విషయాలపై తమకు ఎన్నో పిర్యాదులు వస్తున్నాయని వారికీ కౌన్సిలింగ్ ఇచ్చి వారి ప్రవర్తనలో మార్పు వచ్చేలా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని ఆకాక్షించారు. విద్యార్థులు చదుకున్న పాఠశాలలో జరిగే కార్యక్రమాలకు స్పెషల్ గెస్ట్ గా పిలిచె స్థాయిలో ఉండే ఉన్నత స్థాయి లో విద్యార్థులు ఉండాలని సూచించారు.

**అవార్డు ఎంపిక పట్ల సత్కారం..**
మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఇండియన్ పోలీస్ మేడల్ కు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించడం, జగిత్యాల జిల్లా నుంచి సీఐ నిరంజన్ రెడ్డి అవార్డు కు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు.



# ఇద్దరు నిరుపేద యువతుల వివాహానికి ఆర్థిక సహాయం

**గవాక్షం ప్రతినిధి రాజన్న సిరిసిల్ల :**



దైవం మనుష్య రూపేనా... అనే సామెత చొప్పదండి ఎమ్మెల్యే సత్యం అన్నకి సరిపోతుందని నిరూపించుకుంటున్నారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్నటువంటి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నేడు తన పుట్టిన గ్రామం లో పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబాలకు పెద్దదిక్కు అయ్యారు. ఇద్దరు నిరుపేద యువతుల వివాహానికి ఆర్థిక సహాయం అందించారు.. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్ల పేట గ్రామంలో గరిపెల్లి పెంటమ్మ – కీ.శే.ముత్తయ్య కుమార్తె దేవలక్ష్మి, సడిమెల మల్లవ్వ– కీ.శే.కాశయ్య కుమార్తె నవ్య, ఇద్దరూ నిరుపేద కుటుంబానికి చెందిన యువతుల వివాహానికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మిత్రమండలి జిల్లా అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ మేడిపల్లి దేవానందం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్, కొండే రమేష్ రెడ్డి, గరిపెల్లి రామచంద్రం, అంజన్న గౌడ్, గరుగుల కిరణ్, అఖిల్, నూకల కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అజాగ్రత్తగా ఆటో నడిపిన వ్యక్తిపై కేసు నమోదు

**గవాక్షం, ఎల్లారెడ్డిపేట ప్రతినిధి :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని హిందుస్థాన్ పెట్రోల్ పంప్ సమీపంలో ఓ అజాగ్రత్తగా ఆటో నడిపి ఆటోను బోల్తా కొట్టడంతో సంఘటనలో అందులో ప్రయాణిస్తున్న వ్యక్తికి గాయాలు అయినందున బాధితుని ఫిర్యాదు మేరకు ఆటోడ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన సూరోజు వెంకట్రాజ్యం వ్యక్తిగత పనులకై గొల్లపెల్లి వెళ్లి తిరుగు ప్రయాణం లో ఓ గుర్తు తెలియని ఆటోలో ఎల్లారెడ్డిపేటకు వచ్చేందుకు ఆ ఆటోలో ఎక్కాడు. ఆటో డ్రైవర్ మద్యం మత్తులో అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ హిందు–స్థాన్ పెట్రోల్ పంపు వద్ద పల్టీలు కొట్టించాడు. ఈ ప్రమాదంలో వెంకట్రాజం ఆటోల నుంచి కింద పడగా తలకు కాళ్లకు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహా–యంతో స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అ జాగ్రత్తగా అతివేగంగా నడిపిన ఆటో డ్రైవర్ పై బాధితుడు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

## బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

**గవాక్షం ప్రతినిధి సిరిసిల్ల :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ రూ.4,600 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, కాలేజీ యాజమాన్యాలను ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% విద్యార్థులకు చదువుపై ఆసక్తి లేకుండా చేస్తున్నారనీ, కళాశాల నుండి బయటకు వచ్చే విద్యార్థులు స్కాలర్షిప్ వచ్చేదాకా విద్యార్థులకు కాలేజీ యాజమాన్యంలు సర్టిఫికెట్ ఇవ్వక, విద్యార్థులు పై చదువులు చదవక మధ్యలో ఆపేస్తున్నారని అన్నారు. కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ



కోసం పోరాడిన విద్యార్థులను అక్కున చేర్చుకోవాల్సింది పోయి వారి ఉన్నత విద్యకు నిధులు కేటాయించకుండా ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని విద్యార్థుల సమస్యలపై కేటీఆర్ నాయకత్వం లో పోరాడుతమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు ముగ్దాం అనిల్ గౌడ్, గాజుల మహేష్, శ్రీకాంత్, మల్యాల దేవరాజ, వసీం అక్రమ్, రాజు, వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.

# మీ ఓటు మీ భవిష్యత్తుకు పునాది కావాలి

- మనం వికలాంగులం కాదు
- సత్తా ఉన్న వ్యక్తులం అని నిరూపించుకోవాలి
- డా.ప్రసన్న హరికృష్ణ

**గవాక్షం,కరీంనగర్ ప్రతినిధి:**
వికలాంగులు అంటే ఏ మాత్రం చేతకాని వ్యక్తులు అని, కానీ మనం చేతకాని వ్యక్తులం కాదు, సత్తా ఉన్న వ్యక్తులం అని నిరుపించుకోవాల్సిన సమయం వచ్చిందని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ ప్రసన్న హరికృష్ణ అన్నారు. ఆధివారం కరీంనగర్ కళాభారతిలో తెలంగాణ ఆదర్శ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగ పట్టభద్రుల ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులు అనే పదానికి ముందు వికలాంగులు అనే పదాన్ని ఎక్కువ మొత్తంగా వాడే వారు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిన వారిలో ఎక్కువగా పోరాటం చేసిన వారిలో నేను ఒక్కడినన్నారు. నేటి అవినీతి రాజకీయాలను మార్పు చేయడంలో దివ్యాంగ పట్టభద్రుల ఓటు కీలకం కావాలన్నారు. దివ్యాంగులు వారి భవిష్యత్తుకు పునాధి వేసుకునే అవకాశం వచ్చిందని దాన్ని వృధాచేసుకోవద్దాని తమ సత్తా చాటాలన్నారు. ప్రస్తుత రాజకీయ క్రీనీడలో దివ్యాంగులు నిర్లక్ష్యానికి గురు–అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎన్నికల ఓట్ల కోసమే నాయకులు వారి గురించి మాట్లాడుతూ అందలం ఎక్కుతు తరువాత వారిని విస్మరిస్తున్నరన్నారు. దివ్యాంగులు ఏకతాటిపైకి వచ్చి తమ భాధలను పట్టించుకునే వారికి అవకాశం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో దివ్యాంగులకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, రిజర్వేషన్లు అమలులో పారధర్శకత







పాటించడం లేదన్నారు. మార్పు కోసం ప్రతి ఒక్క దివ్యాంగ పట్టభద్రుడు పిడికిలి భిగించే సమయం ఇదేనన్నారు. దివ్యాంగ పట్టభద్రుల కోసం, యువత భవిష్యత్తు కోసం తన 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదులుకుని మీ ముందుకు వచ్చిన తనను ఆధరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆదర్శ దివ్యాంగులసంఘ ప్రతినిధులతో పాటు వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, పట్టభద్రులు, దివ్యాంగ పట్టభద్రులు పాల్గొని ప్రసన్న హరికృష్ణకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమం లో దివ్యాంగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా గెలిచి సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తా

## పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**గవాక్షం,కరీంనగర్ ప్రతినిధి:**
రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తాను ఎమ్మెల్సీగా గెలిచి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిఫ్ట్ గా ఇస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసిందని.. తనకు సహకరించిన ఢిల్లీ పెద్దలకు రాష్ట్ర నాయకత్వానికి రుణపడి ఉంటానని వెల్లడించారు.. ఎమ్మెల్సీ ఎన్నికలకు మరో 23 రోజులే మిగిలి ఉన్నందున ప్రతి కాంగ్రెస్ కార్యకర్తతో మమేకమై ముందుకు సాగుతానని తెలిపారు... ఎమ్మెల్సీ ఎన్నికలు ఉత్తర తెలంగాణ చరిత్రను మార్చే విధంగా ఉండాలని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తన గెలుపులో పాలుపంచుకోవాలని కోరారు... సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ ఎమ్మెల్సీ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని.. ఉచితంగా తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు... గత 34 సంవత్సరాలుగా తాను విద్యారంగంలో తెలంగాణలో



ఏవిధంగా అయితే రాణించానో.. ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళు_న్నారని పేర్కొన్నారు... ఉత్తర తెలంగాణలో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని.. ప్రభుత్వం మెడికల్ కళాశాల మంజూరు చేసిందని మౌలిక సదుపాయాలు మాత్రం మరిచిపోయిందని ఎద్దేవా చేశారు.. గత ఐదు నెలలుగా ఎమ్మెల్సీ పరిధిలోని 42 నియోజకవర్గాలు పర్యటించాలని.. సమస్యలు తన దృష్టికి వచ్చేయని పట్టభద్రుల సమస్యలు పరిష్కరించేందుకు తాను ఎల్లవేళలా ముందుంటానని పేర్కొన్నారు.. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన ఏడాదిలోనే 55000 ఇచ్చి య–ువతకు భరోసా కల్పించిందని గుర్తు చేశారు... కరీంనగర్ వాహన యూనివర్సిటీ పరిధిలో లా కాలేజ్ తోపాటు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తానని ప్రభుత్వం ప్రకటించడం ఆనందంగా ఉందని అన్నారు.. ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తారని అన్నారు.. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకార భాస్కర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాజీ కార్పొరేటర్లు చాడగొండ బుచ్చిరెడ్డి కాశిరెడ్డి శ్రీనివాస్ శ్రావణ్ నాయక్ మునిగంటి అనిల్, ఫహాద్ గండి రవీందర్ వెన్నం రజిత రెడ్డి షబానా శరణ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

4 సోమవారం 03 ఫిబ్రవరి 2025 జనరల్

RNI No. TELTEL/2023/85185

తెలంగాణ గవాక్షం

సమస్త సమాచార వీక్షణం

సాయంకాలం దినపత్రిక

Website: www.gawaksham.com Mobile: 9849 444 181, 8686 666 222 E-mail: editor@gawaksham.com



## సివిల్ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ

**గవాక్షం, అమ్రాబాద్ :**

అమ్రాబాద్ మండల కేంద్రంలోని మున్ననూర్ గ్రామానికి చెందిన శేబీబీ మంగళగిరి శంకర్‌జి తృతీయ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఈ నల్లమల్ల ప్రాంతంలో కాషాయ జెండా కోసం నమ్మిన సిద్ధాంతం కోసం బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజల పక్షాన పనిచేసిన వ్యక్తి మంగళగిరి శంకర్.. తృతీయ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అమ్రాబాద్ బిజెపి మండల అధ్యక్షులు గోలిరాజు కిసాన్ ముర్చా జిల్లా ఉపాధ్యక్షులు నోముల చంద్రయ్య గౌడ్ కిసాన్ మోర్చా అమ్రాబాద్ మండల అధ్యక్షులు ఎలిజాల చంద్రయ్య, సతీష్ కుమార్ గౌడ్ ఎర్రగినెల వెంకటేష్ చారి మహేష్ యాదవ్ ఎంకన్న నోముల నరసింహ గౌడ్ నోముల శంకర్ గౌడ్ సాయి పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి




- చదువుతోనే జీవితానికి సార్థకత ఏర్పడుతుంది
- విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలి
- విద్యార్థులకు ఉత్తమ విద్యను అందజేస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న కోట కళాశాల యాజమాన్యానికి అభినందనలు
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గవాక్షం,కరీంనగర్ ప్రతినిధి:**

కరీంనగర్ కోట ఇన్స్టిట్యూట్ జూనియర్ కాలేజ్ వార్షికోత్సవాన్ని రామడుగు మండలం దేశరాజుపల్లి వద్ద గల వసుధ కన్వెన్షన్ లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని అన్నారు. చదువుతోనే సార్థకత ఏర్పడుతుంది,కడు పేదరికంలో ఉన్న వ్యక్తులను కూడా సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దే శక్తి ఒక్క చదువుకే ఉందని ఎక్కడో చిన్న గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టిన ఏపీజే అబ్దుల్ కలాం కష్టపడి చదువుకొని మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా, దేశ రాష్ట్రపతిగా ఎదిగారని తెలిపారు. ఇంటర్మీడియట్ అనేది రంగుల ప్రపంచం, విద్యార్థులు రంగుల ప్రపంచానికి ఆకర్షితులు కాకుండా ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి. సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదిగి, కన్నవారికి, ఉన్న ఊరికి, చదువుకున్న కళాశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా, విద్యార్థులకు తనవంతుగా ఉత్తమ విద్యను అందజేయాలన్న సంకల్పంతో కరీంనగర్ పట్టణంలో కళాశాలను స్థాపించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందజేస్తున్న కళాశాల చైర్మన్ అంజిరెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు. భవిష్యత్తులో కళాశాల మరింత అభివృద్ధి పథంలో నిలిచి మరింత మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అంజిరెడ్డి, ప్రిన్సిపల్ సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్, మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.







## మీ కడుపుచల్లగుండ

**గవాక్షం, ఎల్లారెడ్డిపేట ప్రతినిధి :**

ఎల్లారెడ్డిపేట విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ లతీఫ్ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులను గంభీరావుపేటలోని వృద్ధాశ్రమానికి తీసుకెళ్లారు. పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు కొన్ని కొన్ని డబ్బులు సేకరించి వృద్ధాశ్రమంలో భోజనాలు పెట్టిస్తామని పాఠశాల ఉపాధ్యాయులకు చెప్పారు. ఈ విషయం కరస్పాండెంట్ లతీఫ్ కు చెప్పగానే 9వ తరగతి విద్యార్థుల మంచి నిర్ణయానికి విద్యార్థులను అభినందించారు. అందులో భాగంగా విద్యార్థులు సందర్శించి వృద్ధులతో కలిసి కాస్త సమయం గడిపారు. వాళ్లతో కలిసి భోజనం చేసి వృద్ధుల బాగోగులు తెలుసుకొని వాళ్లతో ఆడి పాడి సంతోషంగా గడిపారు. వృద్ధులకు మేమున్నామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ లతీఫ్, ప్రిన్సిపాల్ శరత్ కుమార్, డైరెక్టర్ అష్రాఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పీజీ వైద్య విద్యార్థిని ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి..

కళాశాలలో పిజీ సెకండియర్ పల్మనాలోజి చదువుతున్నారు. జనవరి 30న హాస్టల్ రూమ్ లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. తమ కూతురు ఆత్మహత్యకు తోటి వైద్య విద్యార్థి ఆశిష్ కారణమని ఆర్తీ సాహు తండ్రీ రాజేంద్ర సాహు పోలీసులకు పిర్యాదు చేశారు. రెండు మాసాల క్రితం చెంపమీద కొట్టాడని తమ కూతురు చెప్పిందని పిర్యాదు లో పేర్కొన్నారు. జనవరి 28న తోటి వైద్య విద్యార్థులు అశీష్ ఇంటికి వెళ్ళగా తన కూతురు వెళ్ళకపోవడంతో తమ ఇంటికి ఎందుకు రాలేదని ఆర్తీ సాహు ను ఆశిష్ కోప్పడడంతో 29న ఒంటరిగా ఆశిష్ ఇంటికి వెళ్ళి హాస్టల్ కు తిరిగొచ్చి మరుసటి రోజు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. డాక్టర్ ఆశిష్ పై అనుమానాలు ఉన్నాయని విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ

**గవాక్షం, రాయపర్తి :**

రాయపర్తి మండలం మైలారం గ్రామం మెయిన్ రోడ్ ఎస్సార్ పెట్రోల్ పంప్ ఎదురుగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో వారి ఉద్దేశాన్ని చెబుతూ...వ్యక్తిత్వ వికాసంలో మూడు ప్రధానమైన అంశాలుంటాయి. మనోవికాసం, శారీరక వికాసం ఆధ్యాత్మిక వికాసం. యువత అన్ని రంగాల్లో వికాసం సాధించినప్పుడే సంపూర్ణంగా వ్యక్తిత్వ వికాసం సాధించినట్టు. నాడు స్వామి వివేకానంద ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం ఉన్న 100 మంది యువత చాలు దేశ భవిష్యత్తును మార్చటానికి అన్నారు. అంతటి గొప్పది యువశక్తి. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో యువత ఆన్లైన్ గేమ్ లకు, సెల్ ఫోన్ లకు, సోషల్ మీడియాలకు అలవాటు పడి శారీరక క్రీడలు ఆడటం మర్చిపోతున్నారు. ఇది దేశానికి అత్యంత ప్రమాదకరం. క్రీడా మైదానంలో యువత సంఖ్య తగ్గినప్పుడు దేశం నిస్సతత్వలోకి నెట్టబడుతున్నట్టు సంకేతం. అత్యంత ఎక్కువ యువశక్తి గల యువ సంపన్నమైనది మన దేశం. కాబట్టి, యువత ఆరోగ్యంగా శారీరకంగా దృఢంగా మానసికోల్లాసంగా ఉన్నప్పుడే దేశం సర్వతోన్ముఖాభివృద్ధి చెందినట్టు తెలిపారు. ఈ టోర్నమెంట్ కార్యక్రమం లో పాల్గొని గెలిచినా టీమ్‌లకు మొదటి బహుమతి 30,000/- రూపాయలు, శాశ్వత షిల్డ్, ద్వితీయ బహుమతి 15,000/- రూపాయలు, త్రితీయ బహుమతి 5000/- రూపాయలు, శాశ్వత షిల్డ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రంగు కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల నాయకులు లేతకుల రంగారెడ్డి, మధుకర్ రెడ్డి, మరియు గ్రామ పెద్దలు ఉప్పుగల్లు శ్రీనివాస్, పరుపాటి రాజిరెడ్డి, గ్రామ యూత్ నాయకులు క్రికెట్ టోర్నమెంట్ మేనేజ్మెంట్ ఉల్లెంగల శ్రీను, బొమ్మినేని గౌతమ్ రెడ్డి వివిధ మండలాలకు సంబంధించిన యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ , బిఆర్ఎస్‌లకు అవకాశం ఇస్తే ఏం ఉద్ధరించారు..!?

- పట్టభద్రుల, టీచర్ల సమస్యల కోసం గెలిచిన ఎమ్మెల్సీలు ఏనాడైనా కొట్లాడారా..? మాట్లాడారా..?
- పట్టభద్రుల , టీచర్ల సమస్యలు , 317 జీవో కోసం కొట్లాడింది బిజెపి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపికి ఒకసారి అవకాశం ఇవ్వండి.
- గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొంరయ్య లను గెలిపించండి..

**గవాక్షం,కరీంనగర్ ప్రతినిధి:**

బీజేపీ కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ రామచందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ పట్టభద్రుల , టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో లోగడ గెలిచిన కాంగ్రెస్ , బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఏనాడైనా పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడారా..? టీచర్స్ సమస్యల కోసం పోరాడారా.? గెలుపు కోసమే ఆ రెండు పార్టీలు ఎప్పుడు ఆరాటపడ్డాయే తప్ప , ఏనాడూ సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది , మాట్లాడింది ఏమీ లేదని , ఆ రెండు పార్టీలకు జరగబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, బిజెపి అభ్యర్థులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ , ఎమ్మెల్సీ ఎన్నికల స్టేట్ కోఆర్డినేటర్ రామచందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదివారం రోజున కరీంనగర్లోని విద్యానగర్ రోడ్ లో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల కార్యాలయాన్ని ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ జి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రామ చందర్ రావు, ఎమ్మెల్యే పాయల్ శంకర్ లు మాట్లాడుతూ గత పది ఏళ్లు రాష్ట్రాన్ని ఏలిన బిఆర్ఎస్ , నేడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్, కాంగ్రెస్ లకు పెద్ద తేడా ఏమీ లేదని , ఆ రెండు పార్టీలకు పట్టభద్రుల , టీచర్ల సమస్యలపై పట్టింపు లేదని , వాళ్లను గోస పెట్టిన చరిత్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉంటే నేడు కాంగ్రెస్ కూడా అదే బాటలో పయనిస్తుందన్నారు.. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం వచ్చిందని, పట్టభద్రులు, టీచర్లు జరగబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు సరైన గుణపాఠం చెప్పాలన్నారు. అధికారంలో లేకపోయినా పట్టభద్రుల, టీచర్ల సమస్యల కోసం, జీవో 317 పై కొట్లాడింది బిజెపి యే ననే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. పట్టభద్రులకు, టీచర్లకు బిజెపి ఎప్పుడు అండగా ఉంటుందని , శాసనమండలిలో ప్రభుత్వం మీద పోరాటం చేయాలంటే బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. , జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని, టీచర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఈ సందర్భంగా కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొ%శీ%రయ్యలు మాట్లాడుతూ సమస్యలపై అవగాహన ఉందని, పరిష్కారం కోసం కొట్లాడే ధైర్యం ఉందని , జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులుగా తమకు అవకాశం ఇవ్వాలని వారు ఈ సందర్భంగా కోరారు.అనంతరం ఎమ్మెల్సీ ఎన్నికల పై బిజెపి ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ ముఖ్య నేతలు , ప్రముఖులు , అభ్యర్థులు హాజరై శ్రేణులకు తగిన దిశా నిర్దేశం చేశారు. ఇట్టి సమావేశంలో మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఇంచార్జ్ , ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు , డి.శంకర్, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు , రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి , బత్తుల లక్ష్మీనారాయణ , కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, కళ్లెం వాసుదేవ రెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి , మీడియా కన్వీనర్ కట్టకం లోకేష్ , మైనార్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, లతోపాటు రాష్ట్ర, జిల్లా బాధ్యులు, మండలాధ్యక్షులు , వివిధ మోర్చా బాధ్యులు కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Gudimella Ramesh, Printed at Jantha Book Bindings, H.No: 6-8-132, Sagaraveedi, Hanamkonda, Chowrasta, Warangal District - 506001, Telangana State, Published at Flat No 201, Sita Rama Yashoda Nilayam, Pochammakunta, Hanamkonda - 506001, Warangal District, Telangana State. Editor : Gudimella Ramarao, RNI No: TELTEL/2023/85185, Cell: 8686666222, Email: gawaksham@gmail.com